# ఎక్స్‌పరిమెంట్

— అడిగోపుల వెంకటరత్నమ్

వైస్ ఛాన్సలర్ కృష్ణస్వామి మొదలియార్ ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండు యూనివర్శిటీలో కరస్పాండెన్స్ కోర్సుల గురించి స్టడీ చెయ్యడానికి ఒకనెల రోజులపాటు టూర్ వెళ్ళాడు. తన టూర్ పూర్తయి ఇక రెండు రోజుల్లో ఇండియాకు తిరిగి వస్తాననగా "మారేజెస్ ఇన్ డిఫరెంట్ కంట్రీస్" అనే సబ్జెక్టు మీద అక్కడ "సింపోజియం" యేర్పాటు చెయ్యటం జరిగింది.

అందులో మెల్‌బోర్న్ యూనివర్శిటీకి చెందిన సైకాలజి ప్రొఫెసర్ విశ్వనాథ్ "మారేజెస్ యిన్ ఇండియా" అనే దాని మీద దాదాపు గంటన్నర సేపు అనర్గళంగా యిచ్చిన ఉపన్యాసం ప్రేక్షకుల్ని ఉర్రూతలూపింది. అతను మాట్లాడిన తీరు, అందుకు తగ్గ అభినయం, సబ్జెక్టులోని సారాంశం సభవారందరిని తన్మయత్వంలో ముంచాయి.

క్రిష్ణస్వామి మొదలియార్‌గారు యీ ఉపన్యాసానికి మరింత ఎక్కువగా ముగ్ధుడయ్యాడు. సభ ముగిశాక విశ్వనాథ్‌గార్ని అభినందించడానికి ఆయన కూర్చున్న చోటుకెళ్ళి తన సంతోషం వ్యక్తపరిచాడు.

"మిమ్మల్ని కలుసుకొనే భాగ్యం కలిగినందుకు చాల ఆనందంగా వుందండీ" అన్నాడు ప్రొఫెసర్.

"మీరెంత కాలం క్రిందట ఆస్ట్రేలియా వచ్చారు?" వైస్‌ఛాన్సలర్ అడిగాడు.

"ఏడేళ్ళ అయింది. ఆంధ్రా యూనివర్శిటీలో యం. ఏ. పాసైన వెంటనే యిక్కడకొచ్చి మూడేళ్ళలో డాక్టరేట్ పొందాను. వెంటనే నన్ను ప్రొఫెసర్‌గా నియమించారు.

"మీకు ఇండియాకు తిరిగి రావాలని వుందా"

"మంచి అవకాశం వస్తే తప్పకుండా వస్తానండి"

"ఐతే మా యూనివర్శిటీలో సైకాలజి ప్రొఫెసర్ పోస్టు ఖాళీగా వుంది మీరు అప్లయి చేస్తే మూడు నాలుగు నెలల్లో అక్కడకు వచ్చే ఏర్పాట్లు చేస్తాను."

"తప్పకుండా సార్! మా డిపార్టుమెంటు ద్వారా త్వరలోనే మీకు నా అప్లికేషను చేరేటట్లు చేస్తాను" అన్నాడు సంతోషంగా.

పది నిముషాలు మాట్లాడుకొన్నాక యిద్దరూ సెలవు తీసుకొన్నారు. ప్రొఫెసర్ ఇచ్చిన ఉపన్యాసంలోని కొత్త విషయాలు ఒకదాని వెంట యింకొకటి వైస్‌ఛాన్సలర్‌కు గుర్తుకు వచ్చాయి.

ఆ తర్వాత నాలుగు నెలలకు విశ్వనాథ్ గారు ఆస్ట్రేలియానుంచి వచ్చి యిక్కడ

స్టికాలజీ ప్రొఫెసర్ గా చేరాడు.

అంతవరకు ఇన్‌ఛార్జి ప్రొఫెసర్‌గా వున్న మురహరి ప్రొఫెసర్ విశ్వనాధ్‌ను ఫైనలియర్ క్లాసుకు తీసుకెళ్ళి పరిచయంచేసి వచ్చాడు. ఆ రోజే జాయినై క్లాసుకు రావడంవల్ల స్టూడెంట్స్ ఆయన్ను చూడ్డం అదే ప్రథమం. కాని క్రొత్త ప్రొఫెసరు ఆస్ట్రేలియా నుంచి వస్తున్నాడని మాత్రం వాళ్ళకు తెలుసు. ప్రొఫెసరంటే తలపండి వార్ధక్యంతో వూగులాడుతుంటాడని వూహించుకున్నారు స్టూడెంట్స్. ఎర్రగా, సన్నగా, పొడుగ్గా, అందంగా, ఆకర్షణీయంగా వున్న ముప్పయేళ్ళ విశ్వనాధ్‌గారు వాళ్ళ వూహల్ని తారుమారు చేశాడు.

"సబ్జెక్టు మీకెంత వరకైందో మురహరిగారు చెప్పారు. ఈ రోజు నుంచే లెసన్ మొదలు పెడతాను లేకపోతే యీ తక్కువ వ్యవధిలో సిలబస్ పూర్తి చెయ్యాలంటె కష్టం" అని కుర్చీలోంచి లేచి అందర్నీ ఒక్కసారి చూసి లెసన్ మొదలు పెట్టాడు.

తన అవరు దాటిపోయి రెండో అవర్లో సగం జరిగింది. స్టూడెంట్స్‌లో చలనం లేదు. వాళ్ళెప్పుడు యింతమంచి వాగ్ధాటితో యింత విపులంగా, ఆకర్షణీయంగా చెప్పడం వినలేదు. చెవులప్పగించి వినడం వల్ల ఎంత టైమైందో వాళ్ళకు తెలియలేదు. ఇక మనం రాత్రిళ్ళు నిద్ర చెడగొట్టుకొని నోట్సు వ్రాయనవసరంలేదు. ఒక్కసారి వింటే యిరవై ఏళ్ళ వరకు గుర్తు వుంటుందనుకొన్నారు స్టూడెంట్స్ "ఎంత టైమైంది?" లెసన్ ఆపి ప్రొఫెసర్ అడిగాడు. "సెకండ వరు సగమైందిసార్!"

"ఓ .... ఐయాం సోసారీ!" అంటూ టేబులు మీదున్న పుస్తకాలు గబగబ సర్దుకొని వెళ్ళిపోయాడు.

మూడు నెలలు గడిచాయి స్టూడెంట్స్ లోను, తోటి టీచర్స్‌లోను విశ్వనాధ్‌గారికి గౌరవం పెరిగింది. ఆయన క్లాసుంటే ఏ స్టూడెంటూ, ఎంత అవసరమైన పనివున్నా మానడంలేదు. ఆయన అందరితోను నవ్వుతూ చనువుగా తిరుగుతుండేవాడు

ఓ నాడు వుదయాన్నే ఒక వృద్ధుడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ & బి, టి. & యం. డివిజన్, ఆఫీస్, విజయవాడ

**నోటిఫికేషన్**

నాలుగు నెంబర్లు అశోక్ లేలాండ్ ట్రక్కులు సప్లయిచేయుటకుగాను, టెండర్లు తెరుచుటకు 22-5-74 తేదీ గడువుగల ఈ ఆఫీసుయొక్క నెం. 1/74-75 తేదీ 8-4-74 టెండరు నోటీసు యిందుమూలముగా రద్దుచేయడమైనది.

(సం) .................,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఆర్. & బి.

అప్పటినుంచి అతన్ని మా యింటివద్దనే వుంచుకొని పెంచి పెద్ద చేశాను ఇప్పు డతను యిక్కడే యం యస్‌సి. ఫైనలి యర్ బాటనీ చదువుతున్నాడు. అందరిలానే నేను కూడా నా కుమార్తె పుట్టగానే అతని భార్యగా వూహించుకున్నాను వాళ్లు పెరిగి పెద్దవాళ్లై ఒకర్నొకరు అర్థంచేసుకున్నారు. చదువుకాగానే పెళ్ళి చేసుకుందామని వాళ్ళిద్దరూ అప్పుడప్పుడూ అనుకొంటూ వుంటే నాలుగైదుసార్లు విన్నాను. ఒకరంటే ఇంకొకరికి ఎక్కువ ప్రేమ...అభిమానం అని గమనించాను వాళ్ళిద్దరికి పెళ్ళిచేస్తే నాబరువు బాధ్యతలు చాలవరకు తగ్గినట్టే!"

ప్రొఫెసర్ కుతూహలంగా వింటున్నాడు.

"కాని....నిన్న నా భగవద్గీత కనుపించక, వెతుకుతూవుంటె జయశ్రీ క్లాసు పుస్తకం

---




డా॥ ఎన్. ఆంజనేయులు

## 5. గోరు - గొడ్డలి

గోటితో పోయే దానికి గొడ్డలి దాకా తేవటం అవివేకమో, అమాయకత్వమో అవుతుంది. కేవలం అమాయకత్వంవల్ల, అశ్రద్ధవల్ల వచ్చే జబ్బుల్లో ధనుర్వాతాన్ని ప్రథమంగా పేర్కొనవచ్చు.

ధనుర్వాతపు ( టెటనస్ ) క్రిములు దుమ్ములోనూ, తుప్పు పట్టిన యినుము మీదమూ చేరివుంటాయి. ఏ కొద్దిపాటి గాయం తగిలినా ఈ క్రిములు రక్తంలో ప్రవేశిస్తాయి. ప్రతి ఏడూ ప్రపంచంలో పదిలక్షల మందికి పైగానే ధనుర్వాతం వస్తున్నదట. అందులో సగానికి పైగానే మరణిస్తున్నారు. దుమ్ములోనూ, తుప్పులోనూ మాత్రమే ఈ క్రిములుంటాయని చెప్పటానికి వీలులేదు. చాలామంది రోగులకు గుర్తుంచుకోదగిన గాయమేదీ కనుపించదు. కత్తిపీట కోసుకున్నా, గడ్డం గీసుకొనేటప్పుడు తెగినా, మామూలు ముళ్ళు గుచ్చుకున్నా ధనుర్వాతం వచ్చే అవకాశ మొంది. దవడ పట్టుకుపోవటం, కండరాలు బిగుసుకు పోవటం ఈ వ్యాధి ప్రథమ లక్షణాలు. ఈ రోగం వచ్చాక కొన్నివేల రూపాయలు వెచ్చిస్తే రోగి కోలుకోవచ్చు. ఒక్కోసారి అంతడబ్బూ వృథే అవుతుంది. ఏ చిన్న దెబ్బ తగిలినా వెంటనే టెటనస్ టాక్సాయిడ్ ఇంజక్షన్ వేయించుకుంటే టెటనస్ రాకుండా చేసుకోవచ్చు. పుట్టిన ప్రతి బిడ్డకు ట్రిపుల్ ఏంటిజన్ యిప్పించాలి. ఏ చిన్న గాయమయినా అశ్రద్ధ చేయక పోతే ధనుర్వాతం నుంచి పూర్తిగా తప్పుకోవచ్చు. ఒక్క రూపాయితో పోయేదానికి వేలు వెచ్చించటం అవివేకం కాదా, ఆలోచించండి!

★

లోంచి ఒక ఉత్తరం బయటపడింది దాన్ని చదివాక నామనస్సు వికలమైంది ."

"ఏమిటా ఉత్తరం?"

"పెద్ద పదవిలోవుండి గౌరవనీయుడైన ఒక వ్యక్తిని జయశ్రీ ప్రేమించింది" అంటూ జేబులోంచి ఉత్తరంతీసి ప్రొఫెసర్‌కు యివ్వబోయాడు ఆయన ఉత్తరం తీసుకోకుండా" నో నో యితర్ల ఉత్తరం చదవడం మంచిది కాదు చెప్పండి" అన్నాడు

"కాని ఆయన కిదివరకే వివాహమైంది."


"ఎవరతను ?"

"మీరే "

"నేనా ! యేదీ ఆ ఉత్తరం" అని తీసుకొని చదివి ధర్మారావు కిచ్చేసి "మొదట్లో నే నిక్కడకు వచ్చినప్పుడు నాకు వివాహమైనట్లు ఒకటి రెండుసార్లు ఏదో మాటల సందర్భంలో క్లాసులో చెప్పాను .." అని కొంచం సేపాలోచించి "ఆమె ఈ ఉత్తరం వ్రాసి చాల రోజులైనట్లు దీంట్లోవున్న తారీఖు బట్టి తెలుస్తోంది. నాకు ఇవ్వాలా వద్దా ఎలా ఇవ్వాలి అన్న సంశయంలో పడి ఇంతకాలం జరిగి వుంటుంది. కాని నాకు ఆమెమీద అలాంటి అభిప్రాయంలేదు. ఈ ఉత్తరం చదివాక చాల ఆశ్చర్యంగా వుంది ఆమె యిలాంటి నిర్ణయానికి వచ్చిందంటే !"

"మిమ్మల్ని అపార్థం చేసుకోవడం లేదండి ; ఈ ఉత్తరం ఎదివితేనే తెలు

(మిగతా 66 వ పేజీలో)



మంత్రిగారి పంచవర్ష ప్రణాళిక

# ఎక్స్పెర్మెంటు

[18 వ పేజీ తరువాయి]

స్టూడెంట్ ఆమె మనస్సుల్ని ప్రోత్సహిస్తున్నట్లు."

"ఎందుకు సహాయం చెయ్యమంటారు."

"మీరు ఎలాగైనా జయశ్రీ మనస్సు మార్చి నా మేనల్లుడికి ఆమెకు వివాహం జరిగేటట్లు చెయ్యాలి మనుష్యుల్ని గూర్చి చాల గొప్పగా విన్నాను మీరు తలుచుకొంటే యిది చాల చిన్నపని"

ఈ సంగతి మీ మేనల్లుడికి తెలుసా?"

"తెలియదండి"

"వాళ్ళిద్దరూ మనుషులలాగానే అన్యోన్యంగా వుంటున్నారా?"

"వుంటున్నారు. కాని జయశ్రీ వూరకే ఏదో ఆలోచిస్తూ వుంటున్నది మధ్య"

ప్రొఫెసర్ రెండు నిముషాలాలోచించి "నాలుగు రోజుల్లో ఈ ప్రాబ్లెమ్ పూర్తవుతుంది. మీరు పదిరోజులు పోయాక ఆమె దగ్గర పెళ్ళి ప్రస్తావన తీసుకొచ్చి మీ మేనల్లుడితో చేస్తానని చెప్పండి. ఒప్పుకోగానే వెంటనే ముహూర్తం పెట్టించండి ఇంకో సంగతి, మీరు ఈ విషయంలో నా దగ్గర కొచ్చినట్లు మీ కుమార్తెకుగాని, మేనల్లుడికిగాని తెలియకూడదు అసలు ఈ విషయం తెలియనట్లే ఆమెతో మీరు మెలగాలి. ఈ ఉత్తరం తీసుకెళ్ళి ఏ పుస్తకంలో దొరికిందో దాంట్లోనే పెట్టండి"

"మీ మేలు మరిచిపోను. వస్తానండి" అని విశ్వేశ్వరరావు నమస్కరించి వెళ్ళాడు.

ప్రొఫెసర్ ఆలోచిస్తూ కూర్చున్నాడు.

ఆ రోజు ప్రొఫెసర్ క్లాసుకు వెళ్ళగానే "యిప్పుడు మీకో డిబేటు పెడుతున్నాను .... యిప్పటి భారత స్త్రీలు... వాళ్ళ కర్తవ్యాలు... అనే అంశంమీద, ఒక్కొక్కరికీ ఐదు నిముషాల టైం యిస్తున్నాను అన్నాడు. ఆమాటలు వినగానే క్లాసంతా సంతోషం వ్యక్తపరిచింది

"ఇది స్త్రీలను గురించి కాబట్టి ముందు విద్యార్థినులు మాట్లాడడం మంచిది" అని స్టూడెంట్స్ అందరినీ ఒక్కసారి కలియజూసి "కమాన్ జయశ్రీ ... యువర్ స్టార్ట్" అన్నాడు.

జయశ్రీ తన ఉపన్యాసంలో.

"ఈ కాలంలో ప్రతి స్త్రీ తన శక్తి వున్నంత వరకు చదువుకోవాలి. వీలైనంత విజ్ఞానం సంపాదించాలి. వివాహ విషయంలో స్త్రీకి పూర్తి స్వేచ్ఛ వుండాలి అది ప్రేమించి పెళ్ళి చేసుకోవడం కానివ్వండి. పెద్దవాళ్ళు నిశ్చయం చేసింది కానివ్వండి, పురుషులతో పాటు స్త్రీలు ఉద్యోగాలకు పోటీ పడకుండా పెళ్ళి చేసుకోవాలి పరిమిత సంతానాన్ని కని తన విజ్ఞానం పిల్లల అభివృద్ధికి వినియోగించాలి. తన ఆర్థిక సాంఘిక రాజకీయ స్వాతంత్ర్యాన్ని, వ్యక్తికూ, సమాజానికీ దెబ్బ తగలకుండా వినియోగించాలి. కన్న బిడ్డల్ని ప్రయోజకుల్ని చేసి వీరు నా బిడ్డలు అని గర్వంగా చెప్పుకొనేలా వుండాలి. యిదే నా అభిప్రాయం. రేపు నేను చెయ్యాలనుకొన్నదీ అదే." అని ముగించింది.

అలా రకరకాలుగా స్టూడెంట్స్ మాట్లాడారు. అందరి ఉపన్యాసం ప్రొఫెసర్ పరిశీలనగా విన్నారు.

మర్నాడు ప్రొఫెసర్ లెసన్ పూర్తి చేసి "అందరికీ అర్థమైందా?" అడిగాడు

అర్థం కాలేదంటూ ఒకమ్మాయి లేచి నిలబడింది.

"యింకెవరైనా వున్నారా?"

జయశ్రీ మరో యిద్దరమ్మాయిలు లేచి నిలబడ్డారు.

"అంటే విద్యార్థులందరికీ అర్థమైందన్న

మాట అన్నాడు ప్రొఫెసర్ నవ్వుతూ.

అంతలో అవరు పూర్తయింది

“సరే, పోరను పూర్తి కాలేదు కాబట్టి రేపు క్లాసులో యిదే చెప్పటం [illegible]తుంది. మీ నలుగురూ రేపు సాయంత్రం మా యింటికి రండి. మరోసారి చెప్తాను మీకు వివరంగా. వస్తానంటే నా ఇతర ప్రోగ్రాములు మానుకుని యింటి దగ్గరే వుంటాను. ఆరు గంటలకు రావాలి” అన్నాడు.

అలాగే వస్తామన్నారు అందరూ ఒక్కసారి కోరస్‌గా.

ప్రొఫెసర్ వెళ్ళిపోయాడు.

మర్నాడు సాయంత్రం నలుగురు అమ్మాయిలు ప్రొఫెసర్ యింటికి వచ్చారు పుస్తకాలు పట్టుకొని. ప్రొఫెసర్ వాళ్ళను వాకిట్లో చూడగానే ఆహ్వానించి కూర్చోమని చెప్పి కాఫీకోసం కబురు పెట్టాడు.

పనిమనిషి వాళ్ళ నలుగురికి కాఫి తెచ్చి యిచ్చింది. అమ్మాయిలు కాఫి తాగుతూ అమ్మగార్ని చూడాలన్నారు.

ప్రొఫెసర్ తన భార్య సుధాదేవిని పిల్చాడు ఆమె వచ్చి వీళ్ళ మధ్యలో

## ఏకాంతము



వి. వెంకటేశ్వర్లు, [illegible].

కూర్చొని ఎంతో కలుపుగోలు తనంగా మాట్లాడింది.

ఇలా వాళ్ళు ఆరుగురు మాట్లాడుకొంటూ అరగంటసేపు హాయిగా కాలం గడిపేరు.

అంతలో ప్రొఫెసర్ స్నేహితుడు జయచంద్ర భార్య రాధిక, తన రెండేళ్ళ బాబుతో వాళ్ళింటికి వచ్చింది.

"హల్లో రాధికా! చాలా రోజులకు కనుపించావు జయచంద్ర బాగున్నాడా? ఈ మధ్య వొత్తిగా కనుపించడం మానేశాడు". అని ఆమెను తన స్టూడెంట్స్‌కు పరిచయం చేసి "రావోయ్ మాస్టర్ జయచంద్రా ... ఏదీ ముద్దు ." అంటూ ఆ అబ్బాయిని దగ్గరకు తీసుకొన్నాడు. రాధిక జయశ్రీ ప్రక్కన కూర్చుంది. అందరూ ప్రొఫెసర్‌తో ఆ అబ్బాయి చెప్పే మాటలు ఆసక్తితో వింటున్నారు.

ఇంతలో సుధాదేవి యేడుస్తూ, ఆ అబ్బాయిని ప్రొఫెసర్ చేతుల్లోంచి లాక్కొని "బాబూ! ఆయన దగ్గరకు పోవద్దు... ఆయిన పసిపిల్లల్ని చంపేస్తారు" అంటూ అబ్బాయిని తీసుకొని లోనికి వెళ్ళబోతుంది.

"అమ్మా! ... అమ్మా !!" అంటూ అబ్బాయి యేడుస్తూ వాళ్ళమ్మకేసి చూశాడు.

"సుధా! బాబును వదలు. వాళ్ళమ్మ దగ్గరకు పోనీ అరె ఎందుకలా బాబును నలిపేస్తావ్" అన్నాడు ప్రొఫెసర్ బాధగా.

"నా యిష్టం, నా బిడ్డను నేనేమైనా చేసుకొంటాను. మీ చేతుల్లో పెడ్తే బిడ్డ ప్రాణాలు తీసేస్తారు" యేడుస్తూ అంది.

"నీ బిడ్డ కాదు!"


"మోసంచేసి తీసుక పోవాలనుకొంటున్నారేమో! లాభంలేదు ప్రొఫెసర్‌గారూ"

# "సామాజిక ప్రయోగం"

శాన్‌ఫ్రాన్సిస్కోలో యిద్దరు కళాశాల విద్యార్థులు ఒక సామాజిక ప్రయోగంజరిపారు. సమాజంలో మంచివాళ్లు ఎంతమంది వున్నారు అన్న విషయం కనిపెట్టడానికి ఇద్దరిలో ఒకరు తన స్నేహితురాల్ని ఒక వీధి చివర్న స్తంభానికి కట్టేసి మూల దాక్కున్నాట్ట. ఆ వీధమ్మట ఓ 100 కార్లు వెళ్ళాయట. కాని ఆ అమ్మాయిని ఎవరూ పట్టించుకోలేదట. కొంతమంది చూసీ చూడనట్టుగా వెళ్ళిపోయార్ట. నగరంలో మరో చౌరాస్తాలో యిదే ప్రయోగం జరిపారట. 16 నిముషాల్లో 80 మంది ఆ చౌరాస్తా మీదుగా వెళ్ళారుగాని ఎవరూ పట్టించుకోలేదు. ఎవరూ కట్లు విప్పడానికి ప్రయత్నించలేదు. కట్లు విప్పాలని ఎందుకు అనిపించలేదు అని దారినపోయే ఒకతన్ని అడిగితే "సహాయం కావాలా అని నేను ఆ అమ్మాయిని అగడలేదు, ఆ అమ్మాయిని యిబ్బంది పెట్టడం యిష్టంలేక వెళ్ళిపోయాను" అన్నాట్ట. మరో ఆసామి: "ఈ శాన్‌ఫ్రాన్సిస్కోలో ఎన్నో విపరీతాలు జరుగుతుంటాయి తెల్లారి లేస్తే. ఈ అమ్మాయిని కట్టేసినవాళ్లు యిక్కడే ఎక్కడో దాక్కొని వుండి వుంటారని, నేను సహాయం చేయబోతే నన్ను చావగొట్ట వచ్చునని నా భయం" అన్నాట్ట.

సమాజంలో మంచివాళ్ళు వెతికినా కనపడటం లేదు అని ఆ విద్యార్థులు వాపోయారట!

—వసంత




అని బాబును తీసుకొని లోనికి వెళ్ళింది. అబ్బాయి గుక్కపట్టి యేడుస్తున్నాడు.

"అన్నయ్యా! అబ్బాయి యేడుస్తున్నాడు లోనికెళ్ళి . ." రాధిక ఏవో చెప్పబోయి ఆపేసింది.

"కొంచం మనసు శాంతించని! ఐదు నిముషాల తర్వాత అబ్బాయిని తీసుకొస్తాను."

"మాష్టారూ! అమ్మగారలా మాట్లాడుతున్నారేమి? యిప్పటి దాకా ఎంతో చక్కగా మాట్లాడింది కదా!" ఒకమ్మాయి ప్రశ్నించింది.

"అదో విషాద గాథ!"

"మాకు తెల్సుకోవాలని వుందిసార్" రెండో అమ్మాయి అడిగింది.

"నా భార్య ఎమిదేళ్ళ క్రిందట ప్రసవించలేకపోతే ఆపరేషన్ చేసి చనిపోయిన బిడ్డను బయటకు తీశారు ఇకమీదట గర్భంవస్తే యీమె బ్రతకదన్నారు డాక్టర్లు చనిపోవడం యిష్టమే కాని, బిడ్డలు కలుగకుండా ఆపరేషన్ చేయించుకోనన్నది. డాక్టర్లుమాత్రం గట్టిగా చెప్పారు. కాని యీమె వినలేదు. యిది జరిగిన రెండేళ్ళకు ఆమెలో ఏదో మార్పు రావడం గమనించాను. క్రమేపీ యిలా తయారైంది. పసిపిల్లల్ని చూస్తే, ఒక్కసారిగా యిలా మారిపోతుంది. అప్పుడు మనం చెప్పేదేమీ వినదు! కొన్ని నిముషాలు గడిచాక యధాస్థితికి వస్తుంది".

"డాక్టర్లకు చూపించలేదండీ!" రెండో అమ్మాయి అడిగింది. "చూపించాము, మందులు పనిచెయ్యవు. యింట్లో పసిపాప లుండాలన్నారు. పిల్లలకోసం నేను రెండో పెళ్ళి చేసుకొన్నా లాభంలేదు. అనాథ మెను

ఆపరేషను చేయించుకోమంటే ఒప్పుకోలేదు గర్భం వస్తే ఆమె చనిపోతుందని భయపడి నేనే ఆపరేషను చేయించుకొన్నాను."

జయశ్రీ దీర్ఘంగా నిట్టూర్చింది. ఈ మాటలు విన్నాక ప్రొఫెసర్ లోనికి వెళ్ళి అప్పాయిని తీసుకొచ్చి రాధికకు యిచ్చి "రేపు సాయంత్రం ఇంటికి వస్తానని జయచంద్రకు చెప్పమ్మా!" అన్నాడు.

అలాగేనని ఆమె సెలవు తీసుకొని వెళ్ళింది.

"ఇలా జరిగిన వాళ్ళందరికీ యిలాగే వుంటుందా మాస్టారూ!" జయశ్రీ ప్రశ్నించింది.

"అందరికీ వుండదు.. చాల తక్కువ మందికి యిలా వచ్చే అవకాశముంది. వాళ్ళలో నాభార్య ఒకతె."

ఐదు నిముషాలయ్యాక యింకోరోజు వస్తామంటూ నలుగురు విద్యార్థినులు వెళ్ళిపోయారు.

ప్రొఫెసర్ లోనికి వెళ్ళగానే "మీ ఎక్స్‌పెర్మెంట్ సక్సెసైనట్లేనా!" అడిగింది మహాదేవి నవ్వుతూ.

"గ్రాండ్ సక్సెస్! పిల్లల్ని కని వాళ్ళను స్వతంత్రంగా పెంచి ప్రయోజకుల్ని చెయ్యాలని జయశ్రీ గట్టి అభిలాష. ఇలా నాకు పిల్లలు కలగరని తెలిస్తే ఆమె వెంటనే మనస్సు మార్చుకొంటుంది. ఎందుకంటె అది ప్రేమ కాదు....నా మీద కలిగిన ఒకరకమైన ఆకర్షణ అందుకే యింత ముసుగులో నాటకం."

"మీ నాటకంలో నా కిచ్చిన పాత్ర నటించలేక చచ్చిపోయాననుకోండి. మొగవాళ్ళ నవ్వుల వెర్రి వేశం నా ప్రాణం తీసింది. కొంపదీసి నిజంగా వస్తుందేమోనని ఎంత ఖంగారు పడ్డాననుకొన్నారు. సరే: మీ ఎక్స్‌పెర్మెంట్ విజయవంతమైన దానికి నాకు రాధికకు ప్రజంటేషనేమిటి!"

"గొప్పగా నీ పాత్ర నటించినందుకు నిన్నూ. సకాలంలో నేను చెప్పినట్టు వచ్చి తన పోర్షనుకు న్యాయం చేసిన రాధికను, బుల్లి డిన్నరేను రేపు సినిమాకు తీసుకెళ్తాను. అప్‌కోర్స్! మీవల్ల జయచంద్రకు కూడ సినిమా ఛాన్సు తగిలిందనుకో" అంటూ నవ్వాడు.

పదిహేను రోజులు గడిచాయి.

ధర్మారావు సంతోషంగా ప్రొఫెసర్ యింటికొచ్చి నమస్కరించి "మీరు చెప్పినట్టు పది రోజులు జరిగాక జయశ్రీ నేడిగాను మేనల్లుడితో వివాహం నిశ్చయం చేస్తానని....వెంటనే ఒప్పుకొంది. వచ్చే నెల యిరవై వంచిది. ఆ రోజు ముహూర్తం పెడతానన్నాను...సరే నన్నది. నా కెంతో ఆశ్చర్యం కలిగింది. నిజంగా మీరు ఎంతో సాయం చేశారు. జీవితాంతం ఋణపడి వుంటాను" అన్నాడు.

"యింతకీ ముహూర్తం పెట్టుకొన్నారా"

"శుభలేఖ కూడ ప్రింటు చేయించాను! యిదుగోండి మీ యిన్విటేషను" అంటూ అందించి "మీరు తప్పక రావాలి" అన్నాడు.

"నా స్టూడెంటు పెళ్ళయితే నేను రాకుండా వుంటానా! తప్పకుండా వస్తాను"

ధర్మారావు సెలవు తీసుకొని వెళ్ళాడు.

ప్రొఫెసర్ ఆ పెళ్ళికి వెళ్ళాలనుకొని వెళ్ళలేదు. [సమాప్తం]

★